విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 24 జనవరి 2025 8 పేజీలు

గ్రామీణ పేదలకు 'ఉపాధి' కల్పించాలి

- ఎస్సీ ఎస్టీలకు ఎక్కువ పనిదినాలు కల్పించాలి
- కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామాలలోని పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటం మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి మండల అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని 25 మండలాలలో కేటాయించిన పనులలో 80 శాతం కంటే తక్కువగా ఉన్న మండలాలలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలోపు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటకు రోజువారి లక్ష్యాలను నిర్దేశించడమైనదని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి వారి పని శాతాన్ని మెరుగు పరుచుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులలో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ఎక్కువ పని దినాలు కల్పించాలన్నారు. ఇప్పటివరకు ఎస్సీ కుటుంబాలకు 70.49 శాతం, ఎస్టీ కుటుంబాలకు 59.68 శాతం, ఇతర కుటుంబాలకు 59.27 శాతం పని దినాలు కల్పించామన్నారు. ప్రతి గ్రామంలో ఎస్సీ కుటుంబాలలో ఎంతమందికి జాబ్ కార్డులు ఉన్నాయో చూసుకోవాలన్నారు. ఎంతమందికి పని కల్పించామో లెక్కించుకుంటూ మండల యొక్క ప్రగతిని పెంచే విధంగా చూడాలన్నారు. జిల్లాకు వందరోజులు పని దినాల క్రింద 25 వేల కుటుంబాలను లక్ష్యాలుగా ఇచ్చారన్నారు. ఇప్పటివరకు 2284 కుటుంబాలకు పని కల్పించామన్నారు. పని దినాలలో 61 నుండి 70, 70 నుండి 80, 80 నుండి 90 రోజులకు ఎన్ని కుటుంబాలు ఉన్నాయి చూసుకొని వారికి లక్ష్యాలు ఇచ్చి 100 రోజుల పని దినాలను పెంచాలన్నారు. మెటీరియల్‌కు సంబంధించిన పనులను మార్చి నెలాఖరుకు పూర్తి చేసి నిధులను ఖర్చు చేయాలన్నారు. జిల్లాకు 681 గోకులాల నిర్మాణానికి లక్ష్యాలను ఇవ్వగా 336 గోకులాలను పూర్తి చేయగలిగామన్నారు. మిగిలిన లక్ష్యాలను పూర్తి చేయుటకు రోజువారి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఈ నెలాఖరు లోపు పూర్తి చేయుటకు మండల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 3045 నీటి కుంటలు ఏర్పాటు చేయుటకు లక్ష్యాలు నిర్దేశించబడ్డాయన్నారు. ఇప్పటికీ 411 చోట్ల నీటి కుంటల ఏర్పాటుకు స్థలం నిర్దేశించడం జరిగిందన్నారు. బల్లికురవ, సంతమాగులూరు, మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, ఇంకొల్లు,చినగంజాం, చీరాల, వేటపాలెం ప్రాంతాలలో నీటి కుంటల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు నీళ్లు అందుబాటులో లేనప్పుడు ఈ కుంటల నుండి నీరు ఉపయోగించుకుని పంటలను పండించుకునే అవకాశం ఉంటుందన్నారు. నీటి కుంటలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు తెలిపారు. ఎంఎస్ఎం ఈ సర్వేలో నిర్దేశిత లక్ష్యాలలో ఎక్కువ శాతం పూర్తి చేసిన మండల అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. లక్ష్యాలను అధిగమించుటకు అధికారులు తీసుకున్న చర్యలపై మిగతా 2 లో ...

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దామచర్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారసుడుగా నారా లోకేష్ నాయకుడిగా గొప్పగా ఎదిగారన్నారు. యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై అవగాహన తెచ్చుకోవడమే కాకుండా, మంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు ఇప్పించేందుకు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు ఏర్పాటు చేయడమే కాకుండా, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తెచ్చేందుకు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత

డీఎస్పీ
సాయి ఈశ్వర్ యశ్వంత్

4లో

అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా సూర్యలంక రిసార్టులు

తొలగించాలని మహిళలు ఆందోళన

విశాలాంధ్ర - బాపట్ల : మా ఇళ్ల మధ్య రిసార్టులు నిర్మించటం వలన యాత్రికులు మద్యం మత్తులో మా ఇళ్లల్లోకి వచ్చి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. మా ఇళ్ల మధ్య ఉన్న రిసార్టులను తొలగించాలని అదివి పంచాయతీ పరిధిలోని సూర్యలంక గ్రామస్తులు మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల మండలం సూర్యలంక తీరంలో ఇటీవల కాలంలో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా అడ్డగోలుగా అక్రమంగా రిసార్టులు నిర్మిస్తున్నారు. సహజసిద్ధ అందాలకు ప్రసిద్ధి గాంచిన మిగతా 2 లో ...

పెంచిన కూలి రేట్ల సర్క్యులర్‌ను విడుదల చేయాలి

బాసి పైడయ్య

6లో

రైతాంగంపై బీజేపీ చిన్నచూపు

- 26న మోటార్ సైకిల్, ట్రాక్టర్ ర్యాలీ
- కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిద్దాం
- చర్చలు కాదు, పంటలకు మద్దతు ధర కావాలి
- డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి
- రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను యథావిధిగా అమలు చేయాలి
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రంగారావు

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన ఒంగోలులో జరిగే జిల్లాస్థాయి మోటార్ సైకిల్, ట్రాక్టర్ ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతాంగం పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలి వేసిందన్నారు. రైతు ఉద్యమానికి తలవంచి రద్దు చేసిన నల్ల వ్యవసాయ చట్టాలను తిరిగి అమలు చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం మొత్తం రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం కిందకి తెచ్చేందుకేనని ధ్వజమెత్తారు. సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలు మొత్తం కార్పొరేట్ కంపెనీల గొడుగు కిందకు తీసుకురావటమే లక్ష్యంగా తయారు చేసినవన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రైతాంగం పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సీటు ప్లస్ 50శాతం ప్రకారం మద్దతు ధర నిర్ణయించి, దానికి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచడమే కాకుండా, కూలి కూడా పెంచాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేవలం పట్టణ పేదలకు కూడా అమలు చేయాలన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి చట్టం తేవాలని, ఆహార భద్రత చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కె హనుమంతరావు పాల్గొన్నారు.

కనిగిరిలో బీవీ రాఘవులు పర్యటన

విశాలాంధ్ర – కనిగిరి: సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి బివి రాఘవులు గురువారం కనిగిరిలో పర్యటించారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంను పునః ప్రారంభించిన అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి క్లబ్ రోడ్డు వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లి సిపిఎం పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు అధ్యక్షతన వెలుగొండ జలాల సాధన సదస్సు క్లబ్ రోడ్ నందు నిర్వహించారు. బీవీ రాఘవులు మాట్లాడుతూ ప్రాజెక్టులు అనేవి దేశానికి పట్టుకొమ్మలని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు వరప్రదాయని అని ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు తాగు, సాగునీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కే సయ్యద్ హనీఫ్ సిపిఎం పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు, జీవి కొండారెడ్డి కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు.

బాలికల విద్య, భద్రత ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

మంత్రి బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు : పేద పిల్లలు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నెల్లూరు జిల్లా పెదపవనిలో అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ బాలికల విద్య, భద్రత ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. బాలిక అంటే వధువు కాదు, చదువు.గురుకులాల్లో బాలికలకు డిగ్రీతో పాటు టెక్నికల్ కోర్సులు అందుబాటులోకి తీసుకోస్తాం. పేద పిల్లలు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే చంద్రబాబు నాయుడి లక్ష్యమన్నారు. విద్యార్థులంతా కష్టపడి చదివి తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలని మంత్రి ఆకాంక్షించారు.

వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కస్తాల బాలయ్య

విశాలాంధ్ర- హనుమంతునిపాడు:
కనిగిరి నియోజకవర్గం వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షునిగా హనుమంతునిపాడు మండల పరిధిలోనే ఉన్న తిమ్మారెడ్డి పల్లి వైసీపీ ఇన్చార్జ్ కస్తాల బాలాజీ ఎన్నికైన సందర్భంగా

బాలాజీ మాట్లాడుతూ వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షునిగా పదవి నాకు ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ప్రకాశం జిల్లా వైసీపీ ఇన్చార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు, కనిగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నాకు సహకరించిన హెచ్ఎంపాడు మండల నాయకులకు పేరు పేరునా ప్రతి ఒక్కరికి కస్తాల బాలయ్య కృతగ్నతలు తెలియజేశారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి

విశాలాంధ్ర-పిసీపల్లి :
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి అన్నారు. గురువారం పీసిపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో రైతు సంఘం సభ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయటంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు రాతపూర్వక హామీ ఇచ్చిన స్వామినాథన్ కమిటీ సిఫారసులకి చట్టబద్ధత కల్పించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని అందుకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో రైతు నాయకులు దలేవాల్ ఆమరణ నిరాహార దీక్ష కూర్చున్న తర్వాత దిగివచ్చిన నరేంద్ర మోడీ ఫిబ్రవరి 14వ తేదీన చర్చలకు ఆహ్వానించటం శుభ పరిణామని అన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల్ని అమలు చేయుట కొరకు ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా ట్రాక్టర్లు మోటార్ సైకిల్ ప్రదర్శన నిర్వహించడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని వీరారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రఘునాథరెడ్డి గుజ్జుల బాలిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఘనంగా జరిగాయి. టీడీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఒక మంచి లక్ష్యం అంతకుమించి గొప్ప విజన్‌తో

ముందడుగు వేస్తున్నారని అన్నారు. దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినిధి బృందంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న నారా లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను రాబట్టేందుకు బహుళజాతి సంస్థలతో చర్చలు జరపడం అవి ఫలప్రదం కావడం హర్షణీయమన్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అభినందించారు. నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె మౌలాలి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం, చౌటపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు సందర్భంగా గురువారం విద్యార్థుల సమక్షంలో ముందుగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి తదుపరి కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ వారితో పాటు దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పాఠశాలలోని అధ్యాపకులు తదితర నాయకులు ఉన్నారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ లలిత్ సార్‌ని అధ్యాపకులు గౌరవంగా సత్కరించారు. నియోజక వర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు, నీటిసంగం డిసి అధ్యక్షులు

వెలుగొండా రెడ్డి, చౌటపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మారం శ్రీనివాస రెడ్డి గ్రామంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

అడ్డాగా సూర్యలంక రిసార్టులు

(మొదటిపేజీ తరువాయి)

సూర్యలంక తీరంకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి యాత్రికులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రత్యేంగా శని ఆదివారాల్లో యాత్రికులతో తీరం కిటకిటలాడుతుంది. ఈ నేపథ్యంలో తీరంకు వచ్చిన యాత్రికులు రాత్రుల వేళల్లో మద్యం తాగి రిసార్టులు పక్కనే మా గృహాలు ఉండటం వలన ఇళ్లలోకి వచ్చి అసభ్యంగా మాట్లాడుతున్నారని అమ్మాయిలు ఉన్నారని అని అడుగుతున్నారని తెలిపారు. ఆడపిల్లలు రోడ్డులపై వెళుతుంటే అసభ్యంగా మాట్లాడుతున్నారని ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావటం లేదని వాపోయారు. నివాస గృహాల మధ్య ఉన్న రిసార్టులు గ్రామంలో ఉన్న రిసార్టులు వెంటనే తొలగించాలని కోరారు. గత సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చినట్లు తెలిపారు. మా సమస్యను పరిష్కరించి సూర్యలంకలో అసాంఘీక కార్యాక్రమాలకు నిలయంగా ఉన్న రిసార్టులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

– పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సీపీఐ పోరాటం చేసి ప్రజల పక్షాన నిలబడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్‌లు తెలిపారు. సూర్యలంకలో గురువారం పర్యటించి మహిళలు గ్రామస్తులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. రిసార్టుల వల్ల ఆడపిల్లలు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, సాంఘిక సంక్షేమ బాలికల కాలేజీ వసతి గృహం, బీసీ సంక్షేమ బాలికల వసతి గృహం, ప్రభుత్వ బాలికల మిని గురుకుల పాఠశాలలో నారా లోకేష్‌కి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, నోట్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. సుమారు 4,000 పుస్తకాలు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, శనగ నారా యణరెడ్డి, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, కాకర్ల కోటయ్య, అధికారులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు 'ఉపాధి' కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆరా తీశారు. మిగిలిన మండల అధికారులు వారి లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేకు నిర్దేశించిన లక్ష్యాలలో ఉన్నటువంటి తేడాలను సరిచేసి ఖచ్చితమైన లక్ష్యాలను నిర్దేశించాలని జి.ఎం.డి.ఐ.సి అధికారిని ఆదేశించారు. జిల్లాలో 100 శాతం గృహాల జియో టాకింగ్ పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఆధార్ కార్డులు కలిగి ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు లేని వారు వెంటనే కామన్ సర్వీస్ సెంటర్లలో వారి వివరాలను నమోదు చేసుకుని ఆధార్ కార్డులు పొందాలన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లా ప్రజలందరూ వినియోగించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని, అందుకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సచివాలయంలోని సిబ్బంది ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయని వారిపై చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.వి.విజయలక్ష్మి, పిడి డిఆర్డిఏ పద్మ, డిఎల్‌డివో సి.హెచ్ విజయలక్ష్మి, జి.ఎం.డి.ఐ.సి. బి శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

– గ్రామీణ పేదలకు నివాస ప్రాంతాల్లోనే ఉపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్‌లు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జేసీ ప్రఖర్‌జైన్, డ్వామా పీడీ విజయలక్ష్మిలను బుధవారం కలిసి వినతిపత్రాలు ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరారు. జిల్లాలోని గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటమురళి వీక్షణలో అధికారులకు ఆదేశాలు ఇవ్వటం శుభపరిణామం అన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు గిద్దలూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. టీడీపీ కార్యాలయం వద్ద లోకేష్ చిత్రపటానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాలాభిషేకం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొని వచ్చి నాణ్యమైన విద్యను అందించటంలో యువతకు ఉపాధి కల్పించడంలో ఎనలేని కృషి చేస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ అని వారికి గిద్దలూరు నియోజకవర్గం తరుపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిద్దలూరు పట్టణ ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నా క్యాంటీన్‌లో ప్రజలకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయితీ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, వెంకట దాసు, మరియు పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

శేషమహల్ థియేటర్‌లో..

విశాలాంధ్ర-పామూరు : నారా లోకేష్ బాబు 41వ జన్మదినోత్సవ వేడుకలు గురువారం స్థానిక శేషమహల్ థియేటర్‌లో మండల తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుతో కలిసి మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు కేక్ కట్ చేసి నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా విద్యా విధానమును ప్రతిష్టపరిచి, యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి నిరుద్యోగ సమస్యను తీర్చడానికి లోకేష్ బాబు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం విరాట్ నగర్‌లో వాణిజ్య విభాగం అధ్యక్షులు మోసం నాగేంద్ర చారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పెన్నులు స్వీట్స్ కంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బొల్లా నరసింహారావు చౌదరి, ఆకుపాటి వెంకటేష్, మాజీ సర్పంచ్ డీవి మనోహర్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, షేక్ రాజా రహమ తుల్లా, ఇర్రి కోటిరెడ్డి, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, నరసింగ సాంబయ్య, షేక్ షంషూర్, పాలపర్తి రమణయ్య,, టీవీకే సుబ్బారావు ముబీన మౌలాలి కనిగిరి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి రమణయ్య, సుకేష్ పాల్గొన్నారు.

వెలిగండ్ల టీడీపీ కార్యాలయంలో...

విశాలాంధ్ర-వెలిగండ్ల : నారా లోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా

టిడిపి కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వెలిగండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం లోకేష్ 42 వ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ రాష్ట్రానికి విద్య, సాంకేతిక పరంగా దేశంలోనే ముందు వరుసలో ఉండే విధంగా చేస్తున్నారని అంతేకాక పార్టీ కొరకు కోటి సభ్యత్వ నమోదు చేయించిన ఘనత లోకేష్ దక్కుతుందని, యువతకు స్ఫూర్తి ఆయన చేసే పనేనని టిడిపి నాయకులు అన్నారు. కేక్ కట్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కసునూరి మౌలాలి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, కొండు విజయభాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతి రెడ్డి (ఫైలెట్) మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, యేరువ చెంచి రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌద రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, గుంటక నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో..

విశాలాంధ్ర-గిద్దలూరు : లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వర్ల రామయ్య, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ఎమ్మెల్సీ సభ్యురాలు అనురాధ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కూడలి వద్ద..

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక ఎన్టీఆర్ కూడలి వద్ద గురువారం

మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబయ్య ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి అధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ లోకేష్ నిరంతరం రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పరితపిస్తున్నారు. సీనియర్ నాయకులు కర్నా కోటిరెడ్డి, మండవ ప్రసాద్ మాల్యాద్రి మొరు బోయిన మాల్యాద్రి, బోయపాటి రమణారెడ్డి పాల్గొన్నారు.

రామగోపాలపురంలో ఉచిత ఆధార్ క్యాంపు

విశాలాంధ్ర-వెలిగండ్ల : బాల ఆధార్ తప్పకుండా తీసుకోవాలని వెలిగండ్ల సెక్టార్ సూపర్వైజర్ కమలకుమారి అన్నారు. గురువారం మండలంలోని రామగోపాలపురం బాల ఆధార్ క్యాంపును నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే పిల్లల పౌష్టికాహార పదార్థాలు, పథకాలు పిల్లలకు చేకూరలంటే ఆధార్ తప్పనిసరిగా ఉండాలని ప్రతి పిల్లవానికి ఆధార్ కార్డ్‌తో పాటు జనన ధృవీకరణ పత్రం ఉండాలని తెలియజేసారు. అంగన్వాడీ లో నిర్వహించే ఉచిత బాల ఆధార్ క్యాంపును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆర్లగడ్డ, కృపాజ్యోతి, బోగ్యం నారాయణమ్మ, గజ్జల బాల నాగమ్మ, గూడూరి సలోమీ, జుటికె. మిర్యాము తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాలూరి

విశాలాంధ్ర-దొనకొండ: మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌సీపీ దర్శి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులుగా కాలూరి రమణయ్యను నియమిస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. పవర్ ఎలక్ట్రానిక్స్‌లో ఎం.టెక్ పూర్తి చేసిన రమణయ్య ఇప్పటికే వైసీపీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సేవలందిస్తున్నారు. నమ్మకంతో ఈ పదవి రావడానికి కారకులైన జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డికి, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయనున్నట్లు రమణయ్య చెప్పారు.

వైసీపీ దివ్యాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా బాలచంద్రుడు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం జిల్లా సెక్రెటరీ కొనకనమిట్ల మండల అధ్యక్షుడు నుసుము బాలచంద్రుడు మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని పెదారికట్ల గ్రామానికి చెందిన రుసుముబాలచంద్రుడు ఎంపికయ్యారు. బాల చంద్రుడు మాట్లాడుతూ నాకు ఈ పదవి దక్కేందుకు కృషి చేసిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డికి మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్న వెంకట రాంబాబుకు ,ఎంపీపీ మురళీకృష్ణ కు జడ్పిటిసి సభ్యుడు అఖిదాసరి ఏడుకొండలకు కొనకనమిట్ల మండలం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నామీద నమ్మకం ఉంచి ఈ పదవి నాకు వచ్చేందుకు వచ్చినందుకు పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఎస్సీసెల్ అధ్యక్షుడిగా రవికుమార్

విశాలాంధ్ర-కొమరోలు : పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండలం నుంచి తనను గిద్దలూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు ఎస్సీసెల్ అధ్యక్షులు మేరిగ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ మోహన్‌రెడ్డికి అలాగే గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కుందూరు నాగార్జునరెడ్డికి కొమరోలు మండల నాయకులు జడ్పిటిసి సారె వెంకట నాయుడికి అలాగే కొమరోలు మండల బాధ్యులు నాదెళ్ల వెంగయ్య చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వాహనదారులు తప్పని సరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎస్ఐ సంపత్‌కుమార్ సూచించారు. మండలంలోని పలు చోట్లు జిల్లా అధికారుల ఆదేశాలపై వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం పరిమితికి మించి కూలీల ఆటోలు వెళ్తున్నాయని, పరిమితికి మించి కూలీలను ఎక్కించుకుంటే తప్పని సరిగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమాలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమన్నారు. ప్రభుత్వ నియమాలను పాటిస్తూ వాహన దారులు రహదారి నియమాలు పాటించాలన్నారు. పత్రాలు సక్రమంగా లేని వాహనాలకు జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు.

ఐడి కార్డ్ పోయినది

దొనె వంశీసాయి, S/o. రామిరెడ్డి అను నేను 23-1-2025 న నా పని నిమిత్తం ఒంగోలు నుండి దశరాజు పల్లె వెళ్ళి వస్తుండగా మార్గ మధ్యంలో నా పర్సు పోయింది. అందులో HDFC బ్యాంక్ఐడి కార్డ్ ఉన్నది . ఐడి కార్డ్ నెం. 240701097200684 దొరికిన వారు వెంటనే సంప్రదించండి.

✆ 8074744233

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచనల మేరకు కనిగిరి నూతన డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ హనుమంతునిపాడు మండల పోలీస్ స్టేషన్‌ను బుధవారం రాత్రి సందర్శించి స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు కేసు డైరీలను, సిడి ఫైల్స్, రిజిస్టర్లను పరిశీలించి రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. అలానే పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసులు అన్ని పూర్తి చేయాలని సూచించారు. అలానే టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పెండింగ్ కేసులను త్వరగా విచారణ జరిపి కోర్టుకి పంపాలని అన్నారు.అలానే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. అలానే ముఖ్యంగా గంజాయి, పేకాట,గుట్కాపై ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరపకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. అలానే దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ చేయాలన్నారు. అలానే సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కనిగిరి సీఐ షేక్ ఖాజావలి,ఎస్సై కే మాధవరావు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాచర్ల : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా రాచర్ల మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్యను అందజేయడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని నాయకులు కొనియాడారు. అనంతరం రాచర్లలోని జడ్పీ హై స్కూల్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థిని విధ్యర్దులకు ప్యాడ్‌లు, పెన్నులు చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కటికె యోగానంద్, గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి,నల్లబోతుల శ్రీనివాసులు, యాసం లక్ష్మీ రెడ్డి,యమా సంజయ్,దప్పిలి కాసిరెడ్డి, శిరిగిరి వెంకటపతి, భూపని కాశయ్య,పాపిశెట్టి శ్రీనివాసులు, పఠాన్ ఆఫీస్ ఖాన్,పఠాన్ సనవుల్లా ఖాన్, గుమ్మళ్ల కిరణ్, వీరచరి, సోమవరపు ఆరోగ్యం, బుడమ నాగేశ్వరరెడ్డి, కప్పేట వెంకటేశ్వర రెడ్డి, శేఖర్ రెడ్డి, రమణారెడ్డి,అన్నోజి రావు ,దివాకర్, బోళ్ళం ఆదినారాయణ, సిద్ధం నరసింహులు, వెంకటలక్ష్మి, బాకీ శివ, పోనదన బోయిన శ్రీనివాసులు, బొడ్డు తిరుపతి రెడ్డి, చంద్రశేట్టి, చల్లా రమణ, చల్లా రామకృష్ణ,మున్నా, రసూల్, రాజా, అనూప్,రవి, సర్పంచ్‌లు సగినాల సాయిలు, చంద్ర శేఖర్, జెట్టి వెంకటేశ్వర్లు, మరియు జనసేన నాయకులు ఉలాఫ్ శంకర్, అలిసెట్టి వెంకట్, చిన్న, వెంకట్రావు, రవి, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువులోని ముటుకులలో పశు ఆరోగ్య శిబిరం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సుందర్బంగా డాక్టర్ డా నాగర్ మీరా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలు అనుసరించి పుల్లలు చెరువు మండలంలో పశు వైద్య శిబిరలలో గొర్రలకి నట్టల మందు మరియు షీప్పా వాక్సిన్ సన్న జీవల రైతులకు ఇవ్వటం జరుగుతుందన్నారు. అదే విధంగా దూడలకు నులిపురుగులు మందు తపించటం, గర్భకోస చికిత్స మరియు అనారోగ్యం గల పశువులను పరీక్షంచి మందులను ఇవ్వటం జరిగితుంది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా"నాగుల్ మీరా, పశువైద్య సహాయకులు వెంకటేశ్వర్లు, నాయక్ తోటి సిబ్బంది టీడీపీ నాయకులు గద్దె వెంకటేశ్వర్లు గద్దె సోమశంకర్, చెరుకూరి కిష్టయ్య, గద్దె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన వివేకానంద హైస్కూల్ విద్యార్థులు

బహుమతులు అందజేసిన వక్కలగడ్డ మల్లికార్జున

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణంలో మాంట్రూస్ అకాడమీ ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఒలంపియాడ్ ఆన్లైన్ పరీక్ష నవంబర్ నెలలో నిర్వహించారు. ఈ పరీక్షకు మార్కాపురంలోని శ్రీ వివేకానంద హై స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న బి.రంగ యశ్వంత్, ఆన్లైన్ పరీక్షకు హాజరై రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు, గర్ల్స్ హై స్కూల్ లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని ఆవుల నాగ భార్గవి, ఆన్లైన్ పరీక్ష రాసి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ వేణుబాబు మాంట్రుస్ అకాడమీ తరపున గురువారం పట్టణంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రథమ స్థానం సాధించిన 8వ తరగతి విద్యార్థి రంగా యశ్వంత్ కు మాజీ మున్సిపల్ చైర్మన్ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున విద్యార్థి యశ్వంత్ కు మెమొంటో ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వివేకానంద స్కూల్ కమిటీ సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్ నగదు బహుమతి రూ 2,000, మెడల్ వివేకానంద స్కూల్ ప్రెసిడెంట్ సముద్రాల కోటేశ్వరరావు సర్టిఫికెట్ అందించి విద్యార్థి యశ్వంత్‌ను అభినందించారు. గర్ల్స్ హై స్కూల్ విద్యార్థి ఆవుల నాగ భార్గవి కి మెమొంటో, మెడల్, వెయ్యి రూపాయలు నగదు బహుమతి, సుగుణ మోటార్స్ అధినేత సుబ్రహ్మణ్యం, రైల్వే కాంట్రాక్టర్ గాయం నారాయణరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్కూల్ ప్రెసిడెంట్ సముద్రాల కోటేశ్వరరావు, సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్, ట్రెజరర్ బొంతల సుధాకర్ రావు, ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఉపాధ్యాయులు, గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత

డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

విశాలాంధ్ర-పామూరు : రహదారి భద్రత అందరి బాధ్యతగా వ్యవహరించాలని కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో, ట్రాక్టర్స్ డ్రైవర్లకు సిఐ భీమ నాయక్, ఎస్ఐ కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనలు నడపాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనములు నడపరాదు, ద్విచక్ర వాహనంపై ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ప్రయాణించాలి, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనం నడుపు వారు లైసెన్స్ కలిగి ఉందావలెను, మైనర్ పిల్లలకు నడపడానికి వాహనాలు ఇవ్వరాదు, పరిమితికి మించి ఆటోలల్లో ప్రయాణికులు ప్రయాణించరాదు, అతివేగంతో వాహనాలు నడపరాదు, పశువులను రహదారులపై వదలరాదు, పశువుల వెంట పశువుల కాపరి తప్పనిసరిగా ఉండాలి, ట్రాక్టర్ యజమానులు పొగాకు, కర్రలు, పొట్టు ఇతర సామాగ్రి టాలీ డోర్ లు తెరిచి అధిక లోడును

వేయరాదు. రహదారులపై రాత్రి సమయంలో ప్రయాణించు వాహనదారులు పశువులను గమనించాలి, నిద్ర వచ్చినట్లు అనిపించిన లేదా అలసట అనిపించినా డ్రైవింగ్ ఆపి వేయండి, ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలి, వాహనాలు వేలాడుతు, వెనుక డోర్ ఓపెన్ చేసి ప్రయాణికులను కూర్చో పెట్టరాదు, ఆటో డ్రైవర్లు తమ పక్క ఇరువైపులా ప్రయాణికులను కూర్చో పెట్టరాదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాహన డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కంభం బాప్టిస్ట్ ఫీల్డ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-రాచర్ల : బుధవారం కంభం ఫీల్డ్‌లోని రెట్లపల్లి సంఘములో టీబీసీసీ జనరల్ సెక్రటరీ రెవ తోటకూర శిఖామణి, అసోసియేట్ జనరల్ సెక్రటరీ రెవ.కత్తి ప్రభుదాస్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ రెవ.కువ్వారపు యేసురత్నం మాట్లాడుతూ గతంలో బాప్టిస్ట్ మిషనరీలు చేసిన సేవా పరిచర్య గురించి కొనియాడారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు బోధనలను అనుసరించి సమాజ శ్రేయస్సుకొరకు కృషి చేయాలనీ, బేస్తవారిపేట కేంద్రంగా గిద్దలూరు నియోజకవర్గం మరియు అనేక ఇతర ప్రాంతాలలో కూడా బాప్టిస్ట్ వారి సేవలు మరువలేనివి. విద్య, వైద్య సేవలు చేయుటకు జీవితాలను అంకితం చేసినవారని, అలాంటి బాటలో మనము కూడా కుల, మత, వర్ణ, వర్గ విచక్షణ బేధం లేకుండా సేవలందించుటకు సమర్పణ కలిగి ఉండాలి అని తెలిపారు. ప్రెసిడెంట్ రెవ.కువ్వారపు యేసురత్నం ఎకగ్రీవ ముగా ఎన్నిక కాగా, వైస్ ప్రెసిడెంట్ రెవ. వి.పి. కోటయ్య, సెక్రటరీ రెవ.గర్నెపూడి రవికుమార్, జాయింట్ సెక్రటరీలుగా రెవ. పులుకూరి ఇమ్మానుయేలు, రెవ. మున్నంగి చార్లెస్, ట్రెజరర్ రెవ. కొండెపోగు రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రెవ. కొండెపోగు నాగభూషణం, రెవ. గంగెపోగు సామేలు, రెవ. వై.టి.పి.సాగర్, రెవ.ఆళ్ళగడ్డ జకరయ్య, తంగిరాల మరియమ్మ, రెవ, సీహెచ్ అరుంధతిలను ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 139వ జయంతి బిజెపి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బండ్లమిట్ట సెంటర్ కార్గిల్ బొమ్మ దగ్గర బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యాయాదవ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనముగా నివాళులు

అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ మూడు సార్లు జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులుగా చేసి మహాత్మా గాంధీజీ విధానాలను విభేదించి పార్టీకి రాజీనామా చేశారని, అహింసావాదము తోనే అంగ్లేయులపై పోరాడి దేశానికి స్వాతంత్ర్యము సంపాదించాలి అంటే దాన్ని విభేదించిన సుబోస్ చంద్ర బోసు సాయుధ పోరాటముతోనే స్వాతంత్ర్యము సంపాదించాలి అని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించారన్నారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పివి కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు శివాజీ యాదవ్, నాగేశ్వరరావు, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు దామో దర్, సింగోటి రాజే ష్ వర్మ, అనిల్, కాటా రాధాకృష్ణమూర్తి, కొఠారి సుధాకర్ యాదవ్.ఓబీసీ నాయకులు శ్రీనివాసరావు, మోజే పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర - చీరాల : నాకు మీ రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడి దేశ యువతకు స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్ అని ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు చీరాల మహిళ మండలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడని అన్నారు. గాంధీ యొక్క అహింసా వాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావించి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఆల్ ఇండియా యూత్ లీగ్) అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కె వెంకట్రావు, ఎస్ లలిత ఏ ఎన్ ఎం సీయోను, కె విజయ్,ఎం సంధ్యారాణి,కె జ్యోతి,డి ధనమ్మ,పి శిరీష,డి గీత,ఆకురాతి సుకీర్తన పిఈలు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర - అద్దంకి : స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేటలోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం నేతాజీ ఆంగ్లేయులపై జరిపిన పోరాటం గురించి వక్తలు మాట్లాడుతూ నేటి యువత సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు సీట్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్జెడి దేవ పాలన, రోటరీ కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు, పుట్టమరాజు శ్రీరామచంద్రమూర్తి, తమ్మన శ్రీనివాసరావు, తన్నీరు నాగేశ్వరరావు, బివి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర - చీరాల : సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టచ్చని ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద వృద్ధులకు దుప్పట్లు,బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,అమరా వీరాంజనేయులు, చింతా రమేష్,గుద్దంటి రమేష్,పూర్ణా, డి వి సురేష్, శ్రీనివాసరావు,తిరుపతిరావు,రామబ్రహ్మం, వి, భాస్కర్, ప్రసాద్, సుబ్బారావు, నాగేశ్వరరావు, కాటమ రాజు,తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో....

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యుడు, అజాద్ హింద్ ఫౌజ్ సృష్టికర్త, తిరుగులేని యోధునిగా భారతీయుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని దేశానికి శాశ్వత నేతాజీగా సుభాష్ చంద్రబోస్ పేరు గడించారని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. పట్టణంలోని విజయలక్ష్మి పురంలోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనికులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేతాజీ చేసిన వీరోచిత పోరాటాలను స్మరించుకుంటూ సైనికులు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధునిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అఖండ భారత దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, కె ఆంజనేయులు, షేక్ నిజాముద్దీన్, డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్, బసివి రెడ్డి, పిట్టు సింగా రెడ్డి, రుక్మధర రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే కుటుంబం అభివృద్ధి

విశాలాంధ్ర - అద్దంకి : విద్యతోనే కుటుంబం అభివృద్ధి చెందుతుందని మండల విద్యాశాఖ అధికారి బి, సుధాకర్‌రావు అన్నారు. స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయం నందు గురువారం ఉల్లాస్ (వయోజన విద్య) పై వాలంటరీ టీచర్లకు, వివోఏలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఉల్లాస్ ప్రోగ్రాం సూపర్‌వైజర్ పోతురాజు మాట్లాడుతూ వాలంటరీ టీచర్లు సేవా దృక్పథంతో వయోజనులకు విద్యను నేర్పించాలన్నారు. టీసీఎస్ సంస్థ వయోజనుల కోసం రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కోటేశ్వరరావు, సీసీలు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువగళం రథసారథి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు స్థానిక బొమ్మల సెంటర్‌లో హైటెక్ సుభానీ, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. కేక్ కట్‌చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హైటెక్ సుభాని, పార్టీ నాయకులు కొండ్రగుంటి శివ, గడ్డిపాటి శ్రీనివాసరావు, షేక్ గౌస్, మౌలాలి, అల్లం శ్రీను, మల్లాది సురేష్, బుల్లా మేస్త్రీ, షేక్ బాషి, జానీ, చెరుకూరి శ్రీధర్, చందనాల వెంకటేష్ ఉన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - వేటపాలెం : రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ , పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా కలిసి వేటపాలెం మండలం పాపాయిపాలెంగ్రామంలోఉచిత పశు వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ.వో. చంద్రశేఖర్ రావు బి.ఎల్.డి.ఏ. ఒంగోలు పశు వైద్య సహాయ సంచాలకులు సజ్జ చిట్టిబాబు, డాక్టర్ ఎన్ దేవలక్ష్మి 40గేదెలకు చూడు పరీక్ష ,20 గేదెలకు సాధారణ వైద్యం, 25 దూడలకు సాధారణ వైద్యం నట్టల నివారణ మందులు 30 గేదెలకు గర్భకోశవ్యాధులకు చికిత్సకు ఇంజక్షన్లు చేసి మందులు ఇవ్వడం జరిగింది. రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 18004198800 చరవాణి ద్వారా ఫోన్ చేసి రైతులు తమ సూచనలు సలహాలు నిరువృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. అంతేకాకుండా గోపాల్ మిత్ర కోటి బ్రహ్మం, ఇతర సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ పాల్గొని, పశు వైద్య సిబ్బంది పాల్గొని పశువులకు, దూడలకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు బహువార్షిక పశుగ్రాసాలు సాగును ఉపయోగించుకోవాలన్నారు. రైతులకు సొంతంగా పది సెంట్ల నుండి ఒక ఎకరం భూమి ఉన్న వారు అర్హులని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సర్పంచ్ బసవపూర్ణమ్మ, పశుపోషకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ల తొలగింపు అన్యాయం

వైసీపీ దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వికలాంగుల పింఛన్ల అక్రమ సర్వేలు చేస్తూ వారి పింఛన్లు తొలగింపు అన్యాయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య చల్లా రామయ్య పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కూటమి ప్రభుత్వం నుంచి రాష్ట్రంలో ఉన్న వికలాంగుల పింఛన్ల మీద అక్రమంగా సర్వేలు చేస్తూ అర్హులైన వారిని తొలగించాలని చూస్తే ఎంతటి పోరాటాలు చేయడానికైనా మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు,లోకేష్ వికలాంగుల పింఛన్లు ఇచ్చామని గొప్పగా చెప్పుకుంటున్న వీళ్ళు రాష్ట్రస్థాయిలో వికలాంగులందరినీ మళ్లీ సదరం రీసర్వే చేయిస్తున్నారని దీనివల్ల అంధులు వికలాంగులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నాడు జగనన్న ప్రభుత్వంలో వికలాంగులకు ఇంటి వద్ద వాలంటీర్ల ద్వారా పింఛన్లు అందజేశారే తప్ప ఇలా ఏ సర్వేలు కూడా చేయించ లేదని అలాగే పక్క రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇలా చేసిన దాఖలాలు లేవని తెలియజేశారు. కూటమి సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వికలాంగులు తీసుకుంటున్న పింఛన్లు సంఖ్యను తగ్గించటం కోసం సదరం రీసర్వే ఉద్దేశం ఏమిటంటే వికలాంగుల పర్సంటేజీ తగ్గించి సర్టిఫికెట్లో మార్పులు చేశారన్నారు. 2014 లో పర్సెంటేజ్ ద్వారా పింఛన్లు ఎలా ఇచ్చారో అలా నేడు వికలాంగులకు పర్సంటేజ్ ద్వారా పింఛన్లు ఇవ్వాలనే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కూటమిలో ఉన్న పార్టీ నాయకులు గ్రామాల్లోని వికలాంగులకు పింఛన్ల విషయంలో భయాందోళనలకు గురి చేస్తున్నారని చల్లారామయ్య మండిపడ్డారు. వికలాంగులు అలాగే రాష్ట్రంలోని వికలాంగులకు పింఛన్లు అందజేసే విషయంలో కూటమి ప్రభుత్వం మార్పులు చేస్తే పోరాటానికి సిద్ధమని ఈ సమస్యను హైకోర్టు దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు మల్లెల మౌనిక, కొండముది ఆదాం, తాత నాగరాజు, జిలకర ఉమాచంద్ర, అక్కల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ పింఛన్లు పరిశీలన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండలంలో హెల్త్ పెన్షన్ 15 వేల రూపాయలు తీసుకుంటున్న లబ్ధిదారులను గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వైద్య బృందం వారి నివాసాల వద్ద పరిశీలన జరిగింది. మొత్తం మండలంలో 30 మంది లబ్ధిదారులుఉండగా వారిలో ఒకరు మృతి మిగిలిన 29 మందిని పరిశీలించి సంబంధిత నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో ప్రభుత్వ వైద్యశాల గుంటూరు వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జయకృష్ణ ,మోపిదేవి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శుక్రవారం 24 | జనవరి | 2025

నిజాంపట్నం సొసైటీ భవనం నిర్మాణానికి చర్యలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఉన్న సొసైటీ స్థలం నిరుపయోగం ఉండి పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగి ఉన్నాయి. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, నియోజక వర్గ టీడీపీ నేత అనగాని శివప్రసాద్ చొరవతో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో నిజాంపట్నం సొసైటీ నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. దీంతో ఆ స్థలంలో పెరిగి ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను జెసీబీ సహాయంతో జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య గురువారం దగ్గర ఉండి తొలగింపు చేసి లెవెలింగ్ చేయించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ నిజాంపట్నంలో సొసైటీ శాశ్వత భవనం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దీంతో సొసైటీ నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు నర్రా సుబ్బయ్య తెలిపారు. సుబ్బయ్య వెంట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మైలా నరేష్ యాదవ్, టీడీపీ నాయకులు కేసన మోహనరావు, లంకే మీరయ్య, పచ్చపట్ల గంగరాజు ఉన్నారు.

ప్రకృతి ఆహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పకృతి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించాలని విద్యార్థిని శ్రీ కన్య తెలిపారు. ఎటువంటి రసాయనాలు లేకుండా స్వచ్ఛమైన వ్యవసాయం చేసి పండించిన పంటలు సాగు చేస్తున్నామన్నారు. సాధారణంగా కూరగాయలకు కానీ, ఆకుకూరలకు కానీ రైతులు రసాయనాలు వాడుతుంటారు కానీ మేము ఎటువంటి రసాయనాలు వాడకుండా స్వచ్ఛమైన కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను విక్రయిస్తున్నామని కర్లపాలెం రోడ్డులోని అగ్రికల్చర్ కళాశాల విద్యార్థిని శ్రీ కన్య తెలిపారు. ఈవీఎల్పి ట్రైనింగ్‌లో భాగంగా కళాశాల ఎదుట విద్యార్థులు చిన్నపాటి దుకాణాలను ఏర్పాటు చేసి ఆకుకూరలు మల్టీ గ్రైన్స్ తో తయారుచేసిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నట్లు విద్యార్థిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు శిరీష, లావణ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై విచారణ చేయండి

విశాలాంధ్ర - చీరాల : అద్దంకి మండలంలో కుంచాల మనీషా అదృశ్యం కేసుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిఎస్పీ మహమ్మద్ మోయిన్‌కు బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనీషా తల్లీ సునీత,మేనమామ శేషారావు, బంధువులు జరిగిన అదృశ్యం ఘటనపై డీఎస్పీకి వివరాలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మూడు నెలల కిందట యువతి మనీషా ఇంటి నుంచి బయటకు వెళ్లిందని వెంటనే పోలీసులను ఆశ్రయించమన్నారు. అదృశ్యంపై పలు అనుమానాలు ఉన్నాయని పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. డిఎస్పీ మొహమ్మద్ మోయిాన్ మాట్లాడుతూ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర - మార్టూరు : స్వాతంత్ర సమర యోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు అయిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు గురువారం మండలం లో ఘనంగా నిర్వహించారు. వలపర్ల గ్రామం లోని శ్రీ నేతాజీ విద్యా సంస్థల ఆవరణలో కరస్పాం డేంట్ సయ్యద్ కరీముల్లా నేతాజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ స్వతంత్రం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం గురించి ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పెంచిన కూలీ రేట్ల సర్క్యులర్‌ను విడుదల చేయాలి

కూలీల బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర - చీరాల : హమాలీ వర్కర్స్‌కు పెంచిన కూలీ రేట్ల సర్క్యులర్‌ను తక్షణమే ప్రభుత్వం జారీ చెయ్యాలని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య అన్నారు. గురువారం ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ప్రభుత్వం హమాలీ వర్కర్స్‌కి తక్షణమే కూలీ రేట్లు పెంచాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం హమాలీ వర్కర్స్‌కి కూలీ రెట్లు పెంచాల్సి ఉండగా అగ్రిమెంట్ గడువు పూర్తి అయ్యి ఏడాది దాటిన పలు చర్చల తర్వాత కూలీ రేట్లు పెంచి ప్రభుత్వ సర్క్యులర్ జారీ చెయ్యకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రిని కలసి సివిల్ సప్లైస్ హమాలీ వర్కర్స్ సమస్యలు తెలిపినప్పటికి సత్వరమే పరిష్కరిస్తానని నేటికీ సర్క్యులర్ జారీ చెయ్యలేదని, ప్రభుత్వం కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. 2024 జనవరి ఒకటవ తేదీ నుంచి కార్మికులకు రావలసిన వేతన బకాయిలతో పాటు పెంచిన కూలీ రేట్లతో కూడిన సర్క్యులర్ ను ప్రభుత్వం తక్షణమే జారీ చెయ్యాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐటీయూసీ ఆద్వర్యంలో సివిల్ సప్లైస్ హమాలీ వర్కర్స్ యూనియన్ జనవరి 10వ తేదీన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి,సమస్య పరిష్కారం కాకపోతే జనవరి 21 తరువాత ఎప్పుడైనా తాము సమ్మెలోకి వెళతామని ఆనాడే ప్రభుత్వానికి చెప్పడం జరిగిందని నేటికీ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చెయ్యనందున తప్పనిసరి పరిస్థితుల్లో కార్మికులను సమ్మెలోకి ప్రభుత్వమే నెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నిద్ర బింగి వెంకటరమణ,కార్యదర్శి నిమ్మ శీను,మేస్త్రి పట్నాన రమణ,నిద్రభింగి అప్పన్న,కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు బాపట్ల టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. తొలుత కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేగేశన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ విధ్యావంతుడిగా సహనశీలుడుగా రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరువై ప్రజనేతగా గుర్తింపు పొందారన్నారు. లోకేష్ ఆంధ్ర యువ భవిష్యత్తు అని కొనియాడారు లోకేష్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల సాంబశివరావు,కావూరి శ్రీనివాసరెడ్డి, పల్లం సరోజిని, మందపాటి ఆంద్రేయ, అడే వంశీ, కూచిపూడి శ్యాంసుందర్, ఐనంపూడి షాలెంరాజు, కాగిత నాగభూషణకుమారి, దగ్గుమల్లి ఝాన్సీ, తదితరులున్నారు.

నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ....

విశాలాంధ్ర - నిజాంపట్నం : తెలుగు జాతి ఖ్యాతి నారా లోకేష్ అని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య కొనియాడారు. గురువారం నిజాంపట్నంలో జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నారా లోకేష్ అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ యాదవ్, టీడీపీ నాయకులు పచ్చపట్ల గంగరాజు, మోహనరావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చందోలులో....

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్ ఆధ్వర్యంలో గురువారం చందోలులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘ డిసి ఉపాధ్యక్షులు ఇస్మాయిల్,గ్రామ పార్టీ అధ్యక్షుడు రజాక్, తెదేపా నాయకులు ఖాజా,అతవుర్, అహమద్, సాదిక్, చానా జానీ, బాషా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ శాఖా మంత్రి నారా లోకేష్ జన్మ దినోత్సవ వేడుకలు చీరాల రైల్వే స్టేషన్ వద్ద అర్ధరాత్రి సమయంలో ఘనంగా నిర్వహించారు. స్టేషన్ వద్ద కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం యాభై మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి అవిశ్రాంతంగా నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దోగిపర్తి బాలకృష్ణ, తెదేపా, భాజపా, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తూర్పుగంగవరం యువకుడికి నేషనల్ యూత్ ఇన్స్పిరేషన్ అవార్డు

విశాలాంధ్ర - తాళ్లూరు : యువతకు ఉపాధి కల్పించుటలో మార్గదర్శిగా నిలిచిన తూర్పు గంగవరం యువకుడు మస్తాన్ వలి నేషనల్ యూత్ ఇన్స్పిరేషన్ అవార్డు 2025 ను గురువారం ఢిల్లీలో అందుకున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేంద్ర రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ,డిఫెన్సు మంత్రిత్వశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ఫ్రాస్ట్రీ మంత్రిత్వశాఖలు నేతాజీ సుబాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఢిల్లీలో సంయుక్తనిర్వహించిన కార్యక్రమంలో ఈఅవార్డును అందుకున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి సతీష్ చంద్ర ద్వివేదీ చేతులు మీదుగా మస్తాన్ అవార్డును అందుకున్నారు. నేషనల్ అవార్డును తూర్పు గంగవరం వాసి మస్తాన్ అందుకోవటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సింగరాయకొండ : మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం సింగరాయకొండ మండల పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ నిరంతరం రాష్ట్రం కోసం, ప్రజల కోసం పరితపిస్తున్నారని,గోల్డెన్ స్పూన్ తో పుట్టిన లోకేష్ ప్రజల కోసం ఎండా, వానల్లో తడుస్తూ రాష్ట్ర మంతా పాదయాత్ర చేశారని ఆయన అన్నారు. నేటి యువత మార్గదర్శిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య,పీబి ఛానెల్ చైర్మన్ మండలపు గాంధీ చౌదరీ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, గుళ్ళ వేంకటేష్,నందాని బాషా,మించల బ్రహ్మయ్య, కూనపరెడ్డి సుబ్బారావు, కనిగిరి వెంకటేశ్వర్లు, రవి చౌదరీ,సుదర్శి చంటి, యస్దాని బాషా, వల్లెపు రవి, గర్నీపూడి సుబ్రహ్మణ్యం

ముండ్లమూరు మండలంలో....

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ముండ్లమూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు నిర్వ హించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి నియోజకవర్గ టిడిపి కూటమి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు హాజరయ్యారు. ముందుగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కేకును కోసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నీటి సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేటలో....

విశాలాంధ్ర - బేస్తవారిపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బేస్తవారిపేటలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీసీపల్లిలో....

విశాలాంధ్ర-పిసిపల్లి : ఏపీ ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41 వ జన్మదిన వేడుకలను మండలంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. యువత గ్రామ గ్రామాన కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో లోకేష్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

ఒంగోలులో అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో టీం ఎమ్మెల్యే బిఎన్ ఆర్థిక సహకారంతో ఒంగోలు సంతపేట లోని శివం శరణాలయం నందు వృద్ధులు అనాధలు పేదల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న నలుగురు నిరుపేదలకు 30 వేల రూపాయలఆర్థిక సాయం, పేద దివ్యాంగునికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ. శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా అనాధలకు యాచకులకు 300 మందికి అన్నదానం నిర్వహించారు.

ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతుమన రాష్ట్ర మంత్రి యువ నేత లోకేష్ బాబు పుట్టినరోజు శివం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి పర్యవేక్షణలో ఎమ్మెల్యే బి ఎన్ టీం ఆధ్వర్యంలో నిస్సాయిలైన పేదలకు వైద్య ఖర్చులకు కుటుంబ పోషణకు ఆర్థికంగా సహాయం తో పాటు దివ్యాంగుడు కు మూడు చక్రాల బండి అందించి పేదలకు అన్నదానం చేసి మానవత్వం చాటారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుపుతున్న యువ నేత లోకేష్ బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు శివం ఫౌండేషన్ తరపున తెలిపారు.

25న గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ జాబ్ ఫెయిర్

విశాలాంధ్ర - మార్టూరు : నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ మరియు హెచ్ ఆర్ కో కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8.30 గంటలకు ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించ నున్నారు. అందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మెగా జాబ్ ఫెయిర్ లో పదవ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ప్రత్యక్షంగా గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ టీం రిజిస్ట్రేషన్ చేసిన అభ్యర్థులతో పాటు ఆన్లైన్లో రిజిస్టర్ అయిన ప్రతి ఒక్కరికి వారి అర్హతలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను అందించనున్నట్లు తెలిపారు.

మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు చర్యలు

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి గ్రామపంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునః నిర్మాణం, బోధనా సిబ్బంది పునర్విభజనపై విద్యాశాఖ, అనుబంధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని కలెక్టర్ చెప్పారు. పాఠశాలల్లో డ్రాప్స్ అవుట్స్, బాల్య వివాహాలు అరికట్టడం, నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు, మున్సిపల్ యాజమాన్యాల పరిధిలో ఐదు రకాల పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో విభజనలను తొలగించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మూడు, నాలుగు, ఐదు తరగతులతో నిర్వహించే బేసిక్ ప్రైమరీ పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాల్లోకి విలీనం చేయనున్నామన్నారు. ఆరు, ఏడు, ఎనిమిది తరగతులతో అప్పర్ ప్రైమరీగా నడుస్తున్న పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లోకి విలీనం చేయడానికి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈనెల 25వ తేదీ సాయంత్రంలోగా డీఈవో కార్యాలయానికి ప్రాథమిక నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ వీక్షణ సమావేశంలో డీఈవో పురుషోత్తం, డ్వామా పిడి విజయలక్ష్మి, డి ఆర్ డి ఎ పిడి పద్మ, బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, ఎండీఓలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : రాష్ట్ర ఐటీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మండల కేంద్రమైన దోర్నాల లోని గిరిజన సంక్షేమ వసతిగృహం నందు గురువారం యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన దోర్నాల్లోని గిరిజన సంక్షేమ వసతి గృహం నందు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యువో ఎన్ వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు. బట్టు సుధాకర్ రెడ్డి షేక్ మాబు, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి,, చంటి,ఈదర మల్లయ్య, షేక్ మంజూరు భాష, జిలాని భాష, కే మురళి, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, షేక్ ఇస్మాయిల్, షేక్ నజీర్భాష, సోమేపల్లి శేఖర్ ,పఠాన్ కాన్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరిక్షన్‌బాబుకు సత్కారం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్దారవీడు మండలంలో ఉల్లాస్ ప్రోగ్రాము పెద్దారవీడు, దోర్నాల, వైపాలెం పుల్లలచెరువు, త్రిపురాంత కం మండలంల సంబంధించి స్థానిక పెద్దారవీడు మండలంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యతలో ముందుండాలని ,మహిళలు తలుచుకుంటే జరగని పని ఉండదని ,ఆయన ఉపోద్ఘాటించారు. డి ఆర్ డి ఏ వెలుగు ప్రాజెక్ట్ సంబంధించి మహిళలు ఆరికంగా అభివృద్ధితోపాటు అక్షరాభివృద్ధి కూడా చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఎర్రగొండపాలెం ఏరియా కోఆర్డినేటర్ డి. దానం ,మరియు దోర్నాల మండల ఏపీఎం దర్శనం పోలయ్య, తో పాటు ఐదు మండలాలు ఏపిఎంలు ,సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం దోర్నాల మండలం ఏపీఎం దర్శనం పోలయ్య ,నియోజకవర్గ ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబును శాలువాతో సత్కరించారు. అధికారులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీ జెఎసి అమరావతి మహిళా విభాగం ప్రకాశం జిల్లా చైర్పర్సన్ శ్రీమతి ఎన్ జయలక్ష్మి మరియు కార్యవర్గ సభ్యులు గురువారం గౌరవ ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ.తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులకు వారు పని చేయుచున్న చోట వాష్ రూమ్స్ ఏర్పాటు చేయవలసిందిగా మరియు ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం ప్రకాశం జిల్లా వారికి అసోసియేషన్ కార్యకలాపాల నిమిత్తం కలెక్టర్ వారి కార్యాలయం నందు ఒక రూము కేటాయించవలసిందిగా అసోసియేషన్ భవనం ఏర్పాటు చేయుటకు ఒంగోలు పట్టణం నందు స్థలం కేటాయించవలసిందిగా కోరుతూ అర్జీ ఇచ్చారు. ఈ విషయంలో కలెక్టర్ వారు సానుకూలంగా స్పందించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రతినిధులు మరియు కలెక్టర్ కార్యాలయం మహిళా సిబ్బంది పాల్గొని ఉన్నారు.

కస్తూరిబా విద్యార్థులనీకు పరీక్ష మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి యువగలం అధినేత నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను స్థానిక కేజీబీవీ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీఎన్ఎస్వి మాజీ జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రిని, మిఠాయిలను మరియు పాఠశాల అవసరాల కోసం ఫర్నిచర్ను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజయ్యకు డాక్టరేట్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలోని గొళ్ళవిడిపి గ్రామానికి చెందిన గుమ్మా రాజయ్యకు సౌత్ఆఫ్రికాలోని ఎపికైజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. గుమ్మా రాజయ్య చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన ఆ యూనివర్సిటీ ఆయనను గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసి ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్ ను పంపింది. గుమ్మా రాజయ్య ఇప్పటికే వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. నిత్యం వికలాంగు సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారు. వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించడంలోనూ, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయించడంలోనూ కృషి చేస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన సౌత్ ఆఫ్రికాలోని ఏపీకైజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది తనకు గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసి ప్రదానం చేసిన ఎపికైజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మండలం లోని దేవాంగపురిలో ఉన్న భట్ల వీరన్న అండ్ బీరక నాగయ్య హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్స్ ను చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతటా యువగళం పాదయాత్ర చేసి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి ప్రజా నాయకుడిగా ఎదిగిన నారా లోకేష్ అందరికీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సజ్జ హేమలత, తెదేపా నాయకులు సిద్ది వెంకట బుచ్చేశ్వర రావు, స్థానిక తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రధానోపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, ఉపాధ్యాయులు యారాసు వర ప్రసాదరావు, శేషా రత్నం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఏపీ సీపీడీసీఎల్ కన్స్యూమర్స్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ ఫోరం, (సీజీఆర్ఎఫ్) చైర్‌పర్సన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. గురువారం స్థానిక రామశాస్త్రి కళ్యాణ మండపంలో విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీజీఆర్ఎఫ్‌చైర్ పర్సన్ మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లులు సబ్సిడీ సంబంధిత సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాల న్నారు. 12 సమస్యలను ఆయన పరిష్కరించారు. వినియోగదారుల సంక్షేమా నికి అధికారులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సాధ్యమైనంత వరకు ఎలాంటి వివాదాలు లేకుండా వారి సమస్యలను పరిష్కారం చేయాలని జాప్యం జరిగితే గుణదలలోని సీజీఆర్ఎఫ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ ఎఫ్ మెంబర్ టెక్నికల్ కె.వెంకటకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ ఆర్ సి హెచ్ శ్రీనివాసరావు, మెంబర్ ఇండిపెండెంట్ ఏ.సునీత సూపరిండెంట్ ఇంజనీర్ బాపట్ల జి.ఆంజనేయులు, బాపట్ల డివిజన్ పరిధిలోని అందర డిఈఈలు ఏఈలు ఎకౌంట్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల : 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం పిట్టలవానిపాలెంలోని కేర్ యోగ, నేచరోపతి మెడికల్ కాలేజ్ విద్యార్థులకు రహదరి భద్రత పై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా రవాణాధికారి టి. కె. పరంధామరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శప్రాయంగా ఉండాలని తెలిపారు. యువత ఎక్కువగా ప్రమాదాలు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమని ఆయన విద్యార్థులకు వివరించారు. మోటార్ వెహికల్ ఇనిస్పెక్టర్ డి.బి. వి. రంగారావు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమన్నారు. రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ ఫస్ట్ ఎయిడ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ, కాలేజ్ మానేజ్మెంట్ కిషోర్ రాజు, కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సౌమ్య మహేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల భూముల కోసం కామ్రేడ్ బావిరెడ్డి పోరాటం

నేడు బావిరెడ్డి 45వ వర్ధంతి

విశాలాంధ్ర - కొల్లూరు : పేదలు రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం చల్లపల్లి జమీందా రుకు వ్యతిరేకంగా బావిరెడ్డి చేసిన పోరాటాలు అజరామరంగా నిలిచిపోతాయి. జమిందారి అకృత్యాలకు వ్యతిరేకంగా ఇళ్లు, వాకిలి, భార్య, బిడ్డలను వదిలి అనునిత్యం జమీందారి కబంధ హస్తాల్లో ఉన్న లంక భూముల కోసం బావిరెడ్డి అలుపెరగని పోరాటం చేశారు. జమీందారి కుతంత్రాలకు ఎదురొడ్డి నిలిచి నిరంతరం ఆనాడు తన సహచర పాతతరం కమ్యునిస్టు నాయకులతో కలిసి బావిరెడ్డి వెంకటేశ్వరరావు సాగించిన పోరాటఫలంతోనే వారి చెర నుంచి పంట భూములు రైతుల చేతికి దక్కడానికి మూల కారణం. చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా గాజుల్లంక రైతులు జరిపిన విప్లవాత్మక పోరాటం రాష్ట్రంలోనే సంచలనం సృష్టించింది. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల అభ్యునతికోసం ఎన్ని ఒడిదు దుకులు వచ్చినా, ఇబ్బందులు ఎదురైనా, నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించిన ఆదర్శ కమ్యునిస్టు, . బావిరెడ్డి వెంకటేశ్వరరావు నాటి తెనాలి తాలూకా, కొల్లూరు మండలంలోని ఆవులవారి పాలెంలో1920లో జన్మించారు. కొల్లూరులో ప్రాథమిక విద్యనభ్యసించిన ఆయన ఎస్ఎస్ఎల్సీ చదువుతున్న రోజుల్లోనే జాతీయ భావావేశం అబ్బింది. స్వతంత్ర పోరాట గాధలతో ప్రభావితు లయ్యారు. 1936-38 సంవత్సరంలో గుంటూరు ఏసీ కళాశాలలో చదువుతున్న రోజుల్లో ఆనాటి కాంగ్రెస్ సోషలిస్టు భావాలు గల పులుపుల శివయ్య, మానికేని బసవపున్నయ్య, ప్రతాప రామ సుబ్బయ్య, తుమ్మల వెంకట్రామయ్యలతో ఎ ంది. స్వాతంత్రోద్యమంలో ఆనాటి గ్రామ పెత్తందార్ల ఆగ్రహానికి గురయ్యారు. గుంటూరులో జరిగిన కమ్యునిస్టు పార్టీ మహసభలో పాల్గొని ఆపార్టీలో చేరారు. బ్రిటీష్ ప్రభుత్వ అనుచరుడైన చల్లపల్లి రాజాతో పోరాటానికి సిద్ధపడ్డారు. భావిరెడ్డి జమిందారు తనవికాని లంక భూములను అమ్మి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించగా, కమ్యునిస్టు పార్టీ నాయకులు చల్లపల్లి నారాయణరావుతో కలసి లంక గ్రామాలలో పోరాటం సాగించారు. ఉద్యమంలో ఎన్నో కేసుల్లో నిందితుడయ్యారు. ప్రభుత్వ సహాయంతో జమీందారు, రహస్య జీవితం గడుపుతున్న బావిరెడ్డి అజ్ఞాతంగానే నాయకత్వం వహిస్తూ ఎదుర్కొన్నారు. జమీందా రుకు అండగా ఉన్న పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగి అమాయకులైన రైతు కూలీలపై దౌర్జన్యం చేశారు. రైతు కూలీలు ప్రతిఘ టించడంతో పోలీసులు కాల్పులు నిర్వహించారు. 1947 ఏప్రియల్ 10వ గాజుల్లంకలో ఉద్య మించిన రైతు కూలీల రక్తం కృష్ణనీటిలో కలసి ప్రవహించింది. పోలీసుల కాల్పుల్లో వీరనారి బావిరెడ్డి వియమ్మ (45), సనక సుబ్బారావు (25), మత్తి సుబ్బారావు (18), తాడిశెట్టి వెంకటేశ్వరరావు (12), అమరుల య్యారు. కృష్ణానదీ తీరంలోని గాజు ల్లంకలో చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం రాష్ట్రంలోనే సంచలనం కల్గించింది. పట్టువిడవని విక్రమార్కునిలాగా భావిరెడ్డి వెంకటేశ్వరరావు, కామ్రేడ్ నిమ్మగడ్డ బాలభాస్కరరావు, సనక పోతయ్య, చందన వెంకటేశ్వరరావు, కమ్మెల కనకదుర్గయ్యలలో ఉద్యమాన్ని ఉధృతం చేశారు. ప్రభుత్వం శాంతి భద్రతల పేరుతో సాయుధ పోలీసు దళాలను లంకలపైకి పంపింది. భావిరెడ్డి ఇల్లును చుట్టుముట్టారు. అరెస్టు చేసి తెనాలి, రేపల్లె, విశాఖ, బళ్లారి, జైళ్లకు పంపారు. అస్వ స్థతకు గురికావడంతో వైద్య కోసం విడుదల చేశారు. జమిందారు కక్షకట్టి హత్యకేసులో నిందితుని చేశారు. మరల రహస్య జీవితంలో లంక భూములు, బంజరు భూముల పోరాట ఉద్య మాలను భావిరెడ్డి కొనసాగించారు. జమిందారు ముఠాలను ఎదుర్కొంటూ, పేద ప్రజల పక్షాన ఉండి లంక గ్రామాల్లో తాలుకాలో కమ్యునిస్టు పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శ కమ్యునిస్టు బావిరెడ్డి వెంకటేశ్వరరావు. బావిరెడ్డి తుది శ్వాస వరకు కమ్యునిస్టు సిద్దాంతాల కోసమే కృషి చేశారు. అన్ని పార్టీల వారి అభిమానం పొందిన ఆయన జనవరి 24న మృతి చెందారు. నేటితరం కమ్యునిస్టులు వారిని స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాడానికి మార్గదర్శకంగా నిలిచారు.

నేడు 45వ వర్ధంతి

చల్లపల్లి జమిందారీ వ్యతిరేఖ పోరాట యోధుడు, కమ్యునిస్టు పార్టీ నాయకులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు వర్ధంతి శుక్రవారం సాయంత్రం కొల్లూరు మండలం ఆవులవారిపాలెంలో జరుగుతుందని సీపీఐ బాపట్ల జిల్లా సమితి సభ్యులు ఘంట రాంబాబు, భావిరెడ్డి ప్రభాకరరావులు తెలియజేశారు. ఆవులవారి పాలెం-పెసర్లంక మూడు రోడ్ల కూడలి వద్దనున్న బావిరెడ్డి స్మారక స్థూపం వద్ద నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ, ఎస్టీయూ నాయకులతోపాటు రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు.

సర్వీస్ ప్రొవైడర్స్ గుర్తింపు మేళా

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా ఆధ్వర్యంలో గురువారం సర్వీస్ ప్రొవైడర్స్ గుర్తింపు మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని సర్వీస్ ప్రొవైడర్స్ అందరూ హెూం ట్రయాంగిల్ అర్బన్ యాప్ నందు తమ వివరాలను నమోదు చేసుకుంటే ఉపాధి కల్పిస్తామని కమిషనర్ రవీంద్ర తెలిపారు. మేళాకు పట్టణంలోని వివిధ రకాల చేతి వృత్తుల పని వారు, మెకానిక్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి,మెప్మా సీఈవో శ్రీలత, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : యువగళంతో యువతను ఉత్తేజి తులను చేసి జన్మదిన వేడుకలు కూడా రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా దావోస్‌లో పర్యటిస్తున్న యువనేత నారాలోకేష్ కు శు భకాంక్షలని చీరాల నియోజక వర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ అన్నారు.గురువారం చీరాల గడియార స్తంభం దగ్గర ఘనంగా టీడీపీ జాతీయ కార్య దర్శి, మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినవేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేంద్ర నాథ్ మాట్లాడుతూ గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడు తుంటే యువనేత రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తు న్నారన్నారు. యువగళం ముందు.. యువగళం తర్వాత అన్నట్లు నారా లోకేష్ పాదయాత్ర చేసి యువతను ఉత్తేజితులను చేశారని,వేల కిలో మీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారన్నారు. నాడు రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు యువగళంలో విని నేడు అధికారపక్షంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. చీరాల అభివృద్దే ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండ య్య ప్రధాన అజెండా అని చీరాల ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా ప్రధాన లక్ష్యమన్నారు. నియో జకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని శాసన సభ్యులు మాలకొండయ్య ఆధ్వ ర్యంలో చీరాల నియోజకవర్గం అభి వృద్ధిలో పరుగులు పెడుతుంద న్నారు. అనంతరం 42 కేజీ ల భారీ కేక్ ను కట్ చేసి లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా చీరాల ప్రభుత్వ ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు , బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సజ్జ హేమలత,చీరాల పట్టణ అధ్యక్షులు గజపల్లి శ్రీనివాసరావు,తెలుగుదేశం జనసేన,బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.